క్లుప్తంగా

అంగన్‌వాడీ సెంటర్ల పరిశీలన



ఆత్మకూరు : దామెర మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు, మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జెడ్పీ సీఈఓ విద్యాలత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సెంటర్లలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ సెంటర్లలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ఉండాలన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్



ధర్మసాగర్ : మండలంలోని ముప్పారం శివారులో పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై జానీపాషా బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బొడ్డు జయదీర్, వల్లేపు శ్రీనివాస్, ముప్పారపు నాగరాజు, ముప్పారపు దుర్గరాజు, ఓర్సు శ్రీనివాస్, కరీమాబాద్‌కు చెందిన తొగరు లక్ష్మణ్ ముప్పారం శివారులో పేకాడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకుని రూ.19,650 నగదు, ఆరు బైక్‌లు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సై నరసింహారావు, పోలీస్ సిబ్బంది భిక్షపతి, నరేష్, నగేష్, వేణు, కుమారస్వామి పాల్గొన్నట్లు చెప్పారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని ఓ గ్రామంలో జరుగుతున్న బాల్య వివాహాన్ని ఐసీడీఎస్, చైల్డ్‌లైన్ సూపర్ వైజర్ అడ్డుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. హసుమకొండకు చెందిన ఓ యువకుడితో ముల్కనూరు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు పెళ్లి జరుగుతుందని 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందిందన్నారు. దీంతో పోలీస్, రెవెన్యూ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని అడ్డుకున్నట్లు తెలిపారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఎస్సై సాయిబాబు, డీసీపీఓ సోషల్ వర్కర్ సునీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, సిబ్బంది శ్రీనివాస్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

శాయంపేట : మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీని బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా పోల్ మహేందర్, రేణికుంట్ల చిరంజీవి, కోమటి రాజశేఖర్, జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శులుగా మామిడి విజయ్, భూతం తిరుపతి, కార్యదర్శులుగా మేకల సుమన్, కొంగర భారతి, వంగరి శివశంకర్, జున్నుతుల జీవన్‌రెడ్డి, కోశాధికారిగా కుక్కల మహేష్‌ను ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం ఎన్నికైన వారికి నియామకపత్రాలు అందించారు.

నేతన్నకు భరోసా హర్షణీయం

శాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు నేతన్నకు భరోసా పథకం ద్వారా రూ.18,000 ఇవ్వడం సంతోషకరమని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు బాసాని చంద్రప్రకాశ్ అన్నారు. అలాగే అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించనున్నట్లు తెలిపారు. నేతన్నకు భరోసా పథకం కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 48 కోట్లు కేటాయించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

ఆత్మకూరు : మండలంలోని అక్కంపేటలో ఓ వ్యక్తి మృతిచెందగా కుటుంబ సభ్యులు ఇంటి వద్ద లేక పోవడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అక్కంపేటకు చెందిన ఏడాకుల రాజు (42) అనారోగ్యంతో ఇంట్లోనే మృతిచెందాడు. మృతుడి భార్య, పిల్లలు బంధువుల ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం కుమార్తె వచ్చి చూసేసరికి రాజు విగత జీవిగా ఉన్నాడు. మృతిచెంది నాలుగు రోజులు కావడంతో మృతదేహం దుర్వాసన రావడంతో స్థానికుల సహకారంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తిచేశారు. కాగా గ్రామంలో వ్యక్తి మృతిచెంది దుర్వాసన వస్తున్నప్పటికీ జీపీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టలేదని మాజీ సర్పంచ్ కుమారస్వామి, అనంతరెడ్డి మండిపడ్డారు.

నెరవేరుతున్న సొంతింటి కల

- 717 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- శరవేగంగా సాగుతున్న నిర్మాణ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



దేశరాజుపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు

కమలాపూర్ : దశాబ్ద కాలానికి పైగా సొంతిళ్లు కట్టుకోవాలనే కల నేటికి నెరవేరుతోంది. సుమారు ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని పేర్కొంది. అందులో భాగంగా ప్రభుత్వం మొదటి విడతగా నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసింది. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో పాటు ఆ మిగతా గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్లు కేటాయించింది.

పైలెట్ ప్రాజెక్టుగా దేశరాజుపల్లి

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఆ గ్రామానికి 150 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందిస్తున్నారు. దీంతో నిరుపేదలంతా ఇళ్ల నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం చేపట్టి బేస్‌మెంట్ పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున మొదటి బిల్లు చెల్లించడమే కాకుండా వివిధ దశల్లో ఉన్న ఇళ్లన్నింటికీ ఆయా లెవెల్లను బట్టి బిల్లులు చెల్లిస్తోందని లబ్ధిదారులు అంటున్నారు. దేశరాజుపల్లిలో 150 ఇళ్లకు గాను 82 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉండగా 42 ఇళ్లకు మొదటి విడతగా రూ.లక్ష చొప్పున బిల్లు చెల్లించినట్లు అధికారులు పేర్కొన్నారు.

717 ఇళ్లు మంజూరు..

మండలంలోని 24 గ్రామాలకు గాను మొదటి విడతలో ప్రభుత్వం 717 ఇళ్లు మంజూరు చేసింది. అందులో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన దేశరాజుపల్లికి 150 ఇళ్లు, మిగతా 567 ఇళ్లను అన్ని గ్రామాలకు జనాభా ప్రాతిపదికన మంజూరు చేసింది.

మాట తప్పేది లేదు

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు : ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు : 'ఎన్నికల సమయంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని చెప్పాం. ఇచ్చిన మాట తప్పే పార్టీ కాదు మాది. మాట ప్రకారం నిరుపేదల సొంతింటి కల నెరవేస్తున్నా'మని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పెంచికలపేట గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను పరిశీలించారు. పెంచికలపేటలో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మించాలని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యేకు వినతిప్రతం అందించారు. తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేశ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వాసు, కిరీటి, మాజీ సర్పంచ్ రాజు, మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్, మైనారిటీ మండల అధ్యక్షుడు ఖాజా, జైపాల్‌రెడ్డి, సందీప్, పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండలంలోని 20 గ్రామపంచాయతీలకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రొసీడింగ్ పత్రాలను మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో అధికారులు, నాయకులు కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలానికి 431 ఇందిరమ్మ మంజూరుకాగా ప్రొసీడింగ్ పత్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయ్‌కుమార్ బుధవారం లబ్ధిదారులు పంపిణీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇంటి నిర్మాణం కోసం ఇసుక తరలింపు స్థానిక అధికారుల అనుమతి పత్రాలతో జరగాల్సి ఉంటుందన్నారు. కాగా భీమదేవరపల్లి మండ లా నికి 338 ఇళ్లు మంజూరుకాగా మంజూరు పత్రాలను అధికారులు బుధవారం అందించారు.

మా కల నిజం కానుంది



గతంలో మాకున్న పెంకుటిళ్లు కూలిపోవడంతో ఇన్నాళ్లు కిరాయి ఇంట్లో ఉన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేనోళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామంటే సంబురపడ్డాం. ఇప్పుడు మా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇళ్లు లేనోళ్లందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. మాకున్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నాం. ఇప్పటి వరకు రూ.లక్ష బిల్లు కూడా ఇచ్చింది. చాలా సంతోషంగా ఉంది. ఇళ్లు కూడా నాణ్యతతో కట్టుకుంటున్నాం. అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

\- కాందుర్ల అనూష, దేశరాజుపల్లి

అద్దె కట్టే బాధ తప్పింది



మాకున్న పాత ఇల్లు కూలిపోయి చాలా రోజులు అద్దె ఇంట్లో ఉన్నాం. గత ప్రభుత్వంలో ఇల్లు కావాలని దరఖాస్తులు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామంటే ఆశతో ఎదురు చూసినం. మా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మాకు ఇల్లు మంజూరు చేయడంతో పనులు మొదలు పెట్టాం. మొదటి విడత రూ.లక్ష బిల్లు కూడా వచ్చింది. స్లాబ్ లెవెల్ వరకు పనులు పూర్తి చేశాం. రెండు రోజుల్లో స్లాబ్ కూడా పూర్తి చేయాల్సి ఉంది. అద్దె కట్టే భారం తప్పడంతో కుటుంబ సభ్యులందరం సంతోషకంగా ఉటుంన్నాం. త్వరలోనే ఇంటి నిర్మాణ పనులు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేయాలని సంబురపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞలు.

\- కుమారస్వామి, దేశరాజుపల్లి

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలి



కమలాపూర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిస్తామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ది వైట్ టీ-షర్ట్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెంలో అంబేడ్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచి రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేశారు. అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసి విగ్రహానికి రంగులు వేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పుల్లా వెంకటేశ్, ఏఎంసీ డైరెక్టర్ గట్టు శ్రీధర్, యూత్ నాయకులు రాజు, రాజు, ఎండీ.రహమాన్, కిరణ్, కృష్ణ, మేరుగు గణేశ్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపు తనిఖీ

శాయంపేట : మండలంలో నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఓ గంగాజమున హెచ్చరించారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో శ్రీవెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, బిల్లు బుక్‌లను, లైసెన్సును, విత్తనాలను, ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్ని కంపెనీల విత్తనాలకు సరైన పత్రాలు లేవని గుర్తించి వాటి అమ్మకాలను నిలిపివేశారు. టాటా ప్రొడక్టు వారి బిగెక్స్ 16 ప్యాకెట్లు, రాసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి రాశి స్విఫ్ట్ 2ప్యాకెట్లు, వేద సీడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి డాక్టర్ చంద్రగోల్డ్ 13 ప్యాకెట్లు, యూఎస్ అగ్రిసీడ్స్ వారి యూఎస్ 7067 పది ప్యాకెట్లు మొత్తం 41 ప్యాకెట్ల అమ్మకాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వాటి విలువ రూ.36,941 ఉంటుందని తెలిపారు.

కబ్జాదారులపై చర్య తీసుకోవాలని ధర్నా



ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల జేఏసీ నాయకులు

ఆత్మకూరు : దళితుల స్మశాన వాటికను కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారని ఆరోపిస్తూ బుధవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేశ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ధర్నాను విరమింపచేశారు.

దళితులకు అండగా ఎమ్మెల్యే రేవూరి

మండలంలోని నాగయ్యపల్లిలో దళితుల స్మశాన వాటిక భూమిని గతంలో ఇనాముగా ఇచ్చిన దాత వారసులు తిరిగి స్వాధీనం చేసుకునేందుకు యత్నించగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వారితో మాట్లాడినట్లు కాంగ్రెస్ మండల నాయకుడు అశోక్ తెలిపారు. స్మశాన వాటిక స్థలాన్ని దళితులకే ఇప్పించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన నాగయ్యపల్లి గ్రామస్తులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి చొరవ తీసుకొని అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తున్నారని అన్నారు. సమావేశంలో ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు సుగుణాకర్, క్రాంతి, భాస్కర్, నరేష్, మల్లికార్జున్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సీఐ, ఎస్సైని కలిసిన నాయకులు



శాయంపేట : మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు బుధవారం సీఐ రంజిత్‌రావు, ఎస్సై పరమేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ అధ్యక్షుడు మారెపల్లి రాజు(వరదరాజు), ప్రధాన కార్యదర్శి మామిడి సుదర్శన్, ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్, బాసాని చంద్రమౌళి, కార్యదర్శులు సతీశ్, సదానందం, కోశాధికారి శంకర్, ప్రచార కార్యదర్శి రాములు, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు రాజేందర్ ఉన్నారు.

చీడపీడల నివారణతోనే అధిక దిగుబడులు

- శాస్త్రవేత్త డాక్టర్ సురేశ్



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ సురేశ్

కమలాపూర్ : పంట సాగులో చీడపీడలను సమూలంగా నిర్మూలించినప్పుడే అధిక దిగుబడులు సాధించగలుగుతామని భారతీయ నూనె గింజల పరిశోధనా స్థానం రాజేంద్రనగర్, హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ సురేశ్ అన్నారు. కేవీకే మామునూరు ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పథకంలో భాగంగా వరి, పత్తిలో వచ్చే చీడపీడలు, వాటి నివారణ చర్యలపై బుధవారం మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు స్వయం ఉపాధి కోసం తమ సంస్థ నుంచి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, వాటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ.. పశువులకు సంబంధించిన రెండు రకాల పథకాలు ఎన్ఎల్ఎం, ప్రధాన మంత్రి ఎంప్లాయ్ గ్యారెంటీ పథకాల గురించి, దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌రావు, ఏఓ రాజ్‌కుమార్, ఏఈఓలు రహీం, ప్రశాంత్, జయప్రకాశ్‌రెడ్డి, ప్రతాప్, సరిత, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

'భూ భారతి'ని రైతులు వినియోగించుకోవాలి



హనుమకొండ : మాట్లాడుతున్న ఆర్డీఓ నారాయణ



కమలాపూర్ : ఉప్పల్‌లో విచారణ చేపట్టిన ఆర్డీఓ రమేశ్ రాథోడ్



ధర్మసాగర్ : రైతుతో మాట్లాడుతున్న తహసీల్దార్



వేలేరు : మాట్లాడుతున్న తహసీల్దార్ కోమి

హనుమకొండ (దామెర) : భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఆర్డీఓ నారాయణ అన్నారు. దామెర మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో భూ భారతి సదస్సులో బుధవారం ఆయన మాట్లాడారు. రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా భూ భారతి ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే పరకాల మండలం వెంకటాపూర్ గ్రామంలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. 140 దరఖాస్తులను స్వీకరించారు.

కమలాపూర్ : భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని హనుమకొండ ఆర్డీఓ రమేశ్ రాథోడ్ సూచించారు. మండలంలోని గూనిపర్తి, జూజునూర్ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతి ద్వారా అన్ని రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అనంతరం గూనిపర్తిలో 45, జూజునూర్‌లో 68 దరఖాస్తులు స్వీకరించారు. ఏఎంసీ చైర్ పర్సన్ తొటం ఝాన్సీ, వైస్ చైర్మన్ ఐలయ్య, తహసీల్దార్ సురేశ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శోభారాణి,

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద భూములు కోల్పోతున్న రైతులందరికీ న్యాయం చేస్తామని ఆర్డీఓ తెలిపారు. దేశరాజుపల్లి–ఉప్పల్ గ్రామాల మధ్యలో 12వ నంబరు లెవెల్ క్రాసింగ్ వద్ద రైలు ప్రమాదాల నివారణ కోసం నూతనంగా ఆర్వోబీ నిర్మించనున్నారు. ఇందు కోసం ఇప్పటికే సర్వే పూర్తి కాగా ఆర్వోబీ కింద భూములు కోల్పోతున్న రైతులతో బుధవారం ఆయన సమావేశమై నష్ట పరిహారం విషయమై చర్చించి అవార్డు ఎంక్వైరీ చేశారు. ఆర్వోబీ కింద పట్టా భూములు కోల్పోతున్న రైతులు ఆందోళనకు గురికావద్దన్నారు.

ఆత్మకూరు : జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా బుధవారం అక్కంపేటలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్‌కు అందజేశారు. గ్రామంలో భూ భారతి సదస్సు నిర్వహించడంపై గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్‌లు విజయ, కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ ఇందిర, కాంగ్రెస్ నాయకులు సాంబయ్య, రవీందర్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని హుస్సేన్‌పల్లిలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై 30 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

ధర్మసాగర్ : రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సదానందం అన్నారు. మండలంలోని జానకిపురం గ్రామంలో బుధవారం అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. మొత్తం 124 దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఆర్ఐలు స్పందన, అనిత, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ కోమి తెలిపారు. గ్రామంలో మొత్తం 94 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, సీనియర్ అసిస్టెంట్ హేమనాయక్, ఆర్ఐ సురేందర్ పాల్గొన్నారు.

ఐనవోలు : మండలంలోని వనమాల కనపర్తిలో బుధవారం రెవెన్యూ అధికారులు భూ భారతి సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై 111 దరఖాస్తులు తహసీల్దార్ విక్రమ్ కుమార్ తెలిపారు. భూ భారతి ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

పోరుయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన జేఏసీ నాయకులు

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో డ్రగ్స్ నిర్మూలన వాల్‌పోస్టర్‌ను హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాశ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏప్రిల్ 21వ తేదీ నుంచి భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్‌లో ప్రారంభమైన డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రను ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ప్రారంభించారని గుర్తు చేశారు. అక్కడి నుంచి సైదాపూర్, చిగురుమామిడి, కోహెడ, అక్కన్నపేట మండలాలు పూర్తిచేసుకుని ఎల్కతుర్తికి చేరుకుందని, ఈ సందర్భంగా వాల్‌పోస్టర్ ఆవిష్కరించినట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా డ్రగ్స్, మద్యం, బెల్ట్ షాపులు, అంబర్, గుట్కాలకు బానిసలై యువత, విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నిర్మూళనకు డ్రగ్స్ పోరుయాత్ర జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, జేఏసీ నాయకురాలు కోడూరి శ్రీదేవి, వేముల జగదీశ్, తాళ్లపల్లి జగన్, ప్రభాకర్, చేరాలు, సాతూరి చంద్రమౌళి, సీసీలు శ్రీనివాస్, హైమావతి, వీఓఏలు కవిత, కల్పన, అంగన్‌వాడీ టీచర్లు శోభ, విజయ పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఐనవోలు : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు బుధవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మాదాసు ప్రణయ్ మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పేద ప్రజలకు ఇబ్బంది కలుగకుండా మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించిందన్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పొందుతున్న మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కరోనా కాలం నుంచి మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. దేశ ప్రగతి, అభివృద్ధి, పేదలకు అండదండగా నిలిచే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిఉన్న ప్రతిఒక్కరూ సమీప రేషన్ డీలర్ వద్ద వెళ్లి మూడు నెలల సన్న బియ్యాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రాజు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కిరణ్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు ఆనందం, రమేశ్, వేణు, విజయ్, మహేశ్, లెనిన్, శివమణితో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న గ్రామస్తులు

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పత్తిపాక గ్రామస్తులు బుధవారం రూ.40 వేల విరాళాన్ని శాయంపేట సీఐ రంజిత్‌రావు, ఎస్సై జక్కుల పరమేశ్ సమక్షంలో టెక్నీషన్‌కు అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తున్న పత్తిపాక గ్రామాలను అభినందిస్తున్నట్లు చెప్పారు.

అండగా నిలిచిన మిత్రబృందం



బాండ్ అందజేస్తున్న మిత్రులు

కమలాపూర్ : మండలంలోని శంభునిపల్లికి చెందిన జనగాని సుభాశ్‌గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతిచెందాడు. బాధిత కుటుంబానికి చిన్నానాటి స్నేహితులు, 1995–96లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు అండగా నిలిచారు. బుధవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి రూ.52 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందించారు. కుమారస్వామి, శ్రీనివాస్, వీరస్వామి, సామ్రాజ్యం, యగేందర్‌రెడ్డి, రాజు, కుమార్, రాంశెట్టి ప్రకాశ్, రాజు, కిశోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



శాయంపేట : పెద్దమ్మతల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కోరారు. సాధనపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రతిష్ఠించే పెద్దమ్మతల్లి, పోతరాజుల విగ్రహాలకు కాంగ్రెస్ యువ నాయకుడు మిట్టపల్లి సతీశ్ రూ.1లక్ష విరాళం అందించారు. బుధవారం నిర్వహించిన పెద్దమ్మతల్లి, పోతరాజు విగ్రహాల ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. సతీశ్ పెద్దమ్మతల్లి, పోతరాజు విగ్రహాలను బహూకరించడం సంతోషకరమన్నారు. ఈనెల 6న విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిందం రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.